# ప్రచార హోరు.. బీఆర్ఎస్ జోరు

- ఊరూరా ఎన్నికల ప్రచారం
- పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు
- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తుర్కయాంజాల్, అక్టోబర్ 31 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికలు అనగానే అనేక పార్టీలు వస్తాయని, వారి మాయమాటలను నమ్మి మోస పోవద్దన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గంలో రూ.2931 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని వివరించారు. మున్సిపాలిటీలో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ ఉన్నప్పటికీ ప్రత్యేక నిధులను కేటాయించి మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ.. ప్రజలంతా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్, కౌన్సిలర్లు కీర్తన, గుండ భాగ్యమ్మ, బీఆర్ఎస్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు ఆర్ల కృష్ణ, రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ మేతరి అశోక్, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, నాయకులు చెక్క బాల నర్సింహ, బాబయ్య, మేతరి శంకర్, పవన్ గౌడ్, కొమ్మని దయానంద్, చెక్క సుధాకర్, మల్లయ్య, కార్తిక్, అశ్వీని తదితరులు పాల్గొన్నారు.

**తుర్కయాంజాల్ :** మున్సిపాలిటీలో కారు ప్రచార జోరు పెరిగింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలే కాకుండా సాధారణ ప్రజలు సైతం బీఆర్ఎస్ ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ, కొహెడలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాగన్నగూడలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు కందాడి సురేందర్‌రెడ్డి, కొహెడలో వార్డు అధ్యక్షుడు బుడ్డ విజయ్ బాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొహెడ మాజీ ఉప సర్పంచ్ కందాళ బిందు రంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మర్రి కృష్ణారెడ్డి, కందాడ నరేందర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బూర రమేశ్, యాదమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.



తుర్కయాంజాల్ : ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



మంచాల : చిత్తాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

మంచాల : మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. నోముల, చిత్తాపూర్, కొర్రవానితండా, సత్తితండా, మంచాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏర్పుల చంద్రయ్య, బొడ్డు నాగరాజుగౌడ్, గంట విజయ్, పల్నాటి బాల్‌రాజ్, జంబుల కిషన్‌రెడ్డి, మొగిలి వెంకటేశ్, పల్నాటి ప్రభాకర్, శంకర్ నాయక్, జంగయ్య, చింతకింది వీరేషం, పెద్దిరాజు, ఏర్పుల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మరింత అభివృద్ధి కోసం..

ఇబ్రహీంపట్నంరూరల్ : బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి అన్నారు. పోచారం గ్రామంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో కారు గుర్తుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వారు తెలిపారు. దండుమైలారం గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ రవణమోని మల్లీశ్వరి ఆధ్వర్యంలో, ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడ, ఉప్పరిగూడ, రాయపోల్, దండుమైలారం, నాగన్‌పల్లి, నెర్రపల్లి, పోల్కంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**యాచారం :** మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. మంగళవారం మండలంలోని నల్లవెల్లి, తక్కళ్లపల్లి, గున్‌గల్, ధర్మన్నగూడ తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో రాష్ట్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిల్లా రాములు, ఓరుగంటి యాదయ్యగౌడ్, పాలకూర్ల లక్ష్మీపతిగౌడ్, తలారి మల్లేశ్, కాసాని రవి, బొల్లంపల్లి వెంకటేశ్, రమేశ్ తదితరులున్నారు.

### అభివృద్ధికే పట్టం కట్టాలి

ఆదిబట్ల : కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ వనం శ్రీను అన్నారు. మంగళవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గోపగళ్ల బాబు, కాకి రవీందర్, దేవరపల్లి శ్రీనివాస్, కాకి మహేందర్, గోదాసు మధు, ముక్కెర నారాయణ, నర్సగళ్ల ప్రవీణ్ పాల్గొన్నారు.



బాటసింగారం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**అబ్దుల్లాపూర్‌మెట్ :** మండలంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. అనాజ్‌పూర్, గుంతపల్లి, మజీద్‌పూర్, బాటసింగారం, లష్కర్‌గూడ, అబ్దుల్లాపూర్, కవాడిపల్లి తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రాభివృద్ధికి సిఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించారు. కారు గర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంది భాస్కర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కంది ధన్‌సాగర్‌రెడ్డి, నాయకులు ఎర్రవెల్లి గౌరీశంకర్‌చారి, పట్టాభిచారి, పెంటాచారి, ఉమాకాంత్‌చారి, మోడెపు వెంకటేశ్‌గౌడ్, ఏసూరి జంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆదిబట్ల : కొంగరకలాన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నంరూరల్ : పోచారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కృపేశ్, వైస్‌ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి తదితరులు



యాచారం: నల్లవెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్



ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మారుతుందని, బీఆర్ఎస్ పార్టీని ఢీకొట్టే సత్తా ఏ పార్టీకీ లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. యాచారం మండలం కుర్మిద్ద, కొత్తపల్లి, నక్కసింగారం, గ్రామాల నుంచి మంచాల మండలం ఆంబోతుతండా, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మంచాల, అక్టోబర్ 31 : మంచాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1984-85 బ్యాచ్ 10వ తరగతిపూర్తి చేసుకున్న విద్యార్థులంతా దండేటికార్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. ఒకే వేదికపైకి వచ్చి ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొత్తూరు శేఖరప్ప, లోకేశ్, రాంరెడ్డి, సంధ్యారాణి. కృష్ణ, కాళీదాస్, నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదగిరి రెడ్డి, అజీస్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

మంచాల, అక్టోబర్ 31 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పక్కాగా వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సీఐ కాశీవిశ్వనాథ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆగపల్లి సాగర్ రహదారిపై మంచాల ప్రధాన చౌరస్తాలో పోలీసులు పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు తరలించినట్లైతే వెంటనే వాటిని సీజ్ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ రవి నాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మితే చర్యలు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 31: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని శంషాబాద్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు సమయపాలన పాటించాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు రూ. 81,52,783 విలువైన 16,238 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం 18 మంది పైన కేసులు నమోదు చేసి, ఒక వాహనం, (కారు)ను స్వాధీనం చేసుకునట్లు చెప్పారు. ఆరుగురిని బైండోవర్ చేశామన్నారు.



పూర్వ విద్యార్థులంతా ఒకచోట సమావేశం నిర్వహించుకున్నారు. షాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం అందరూ ఒకచోట కలుసుకున్నారు.

షాబాద్, అక్టోబర్ 31: